గోలకొండ పత్రిక

102757

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

హైదరాబాదు, (దక్కన్.)

సం॥చందా రూ ౭-౦-౦
అర్థ ,, ,, ౩-౧౨-౦
విడి ప్రతిక ౦-౧-౪

GOLKONDA PATRIKA

ఒక వారము తరువాత ప్రాతపత్రిక కోరినచొ వెలకు పరిమితి లేదు.

HYDERABAD, Dn.) THURSDAY 3-5-1934

సంపుటము ౮ { శా.శ.౧౮౫౬ శ్రీభావనామసం॥ అధికవైశాఖ బ॥ ౪ గురువారము ౨౮-౭-౪౩ఫ { సంచిక ౬౭

భారతీయాయుర్వేదము * * కుమారతంత్రము

కుమారతంత్ర నిర్వచనము

(గత సంచిక తరువాయి)

అన్నప్రాశనము

శ్లో॥ యథోక్త విధినా బాలం మాసి షష్ఠేఽథ భోజయేత్
అన్నం తం ప్రాశయేత్ క్షిప్రం త్రికస్థ ద్వయోర్ మాత్. చ. శా.

పిమ్మట వైద్యవాను సారముగా శిశువునకు ఆఱవనెలయందుగాని ఎనిమిదవ మాసమునందుగాని అన్నప్రాశన మొనర్చి క్రమముగా అన్నముతినుట కభ్యాసము చేయవలయును.

సూ. షష్ఠే ఽన్నప్రాశనమ్ [illegible]. సు. శా.

ఆఱవమాసమందైనను లేదా, ఆఱవ మాసముయందు అన్నప్రాశనము చేయవలయును.

శిశువులకు అన్నము పెట్టవలసిన విధి

శ్లో॥ పాయసం [illegible] స్నిగ్ధం ప్రభూతం లవణాన్వితం
ప్రాశయేచ్ఛిశుకం [illegible] బలాగ్నాభివృద్ధయే. శా.

మెత్తగా వండిన అన్నములో పంచదార నెయ్యివేసి కాని ఉప్పుతో నలిచి దాని ఆరయులో కలిపి పసికి అయిన్నముచే తినిపించినయెడల శిశువునకు ఆరోగ్యము కలిగి బలముకలుగును.

ఇంక ఓడ ముద్ద (వాము, ఓమ) ఉప్పుతో కలిపిన అన్నము పెట్టుట ఆజీర్ణము కలుగకుండుటకును. అన్నములో వేసిన నెయ్యి చక్కగా జీర్ణమయి శిశువుయొక్క శరీరమునకు పుష్టికలుగును చెప్పబడినది. మాములుగా యింట్లో చేయుచుండుట ఆచారముగా నున్నది. పిల్లలకు సంవత్సరము నిండువఱకును అన్నములో పప్పుగడా పెట్టరాదు. పప్పుపెట్టిన పిల్లలు త్రాగుపాలకు విరుద్ధాహారమగును. ఇంకను చారు, పప్పుచారుపై చేటయు పోసి పెట్టవచ్చును.

ఆభరణాది ధారణము

సూ. మణయశ్చ ధారణీయాః [illegible] [illegible] జీవతాం [illegible] [illegible] [illegible] ప్రశంసేయురథర్వవేదవిదః. సు. శా.

వైడూర్యము, పుష్యరాగము, పిలము, వజ్రము, ముత్యములు మొదలగు మణులను శిశువులకు ధరింపజేయవలయును. [illegible], నల్లపూసలు, గురిగింజలు, యిత్తడి మొదలగు [illegible] [illegible] కొమ్ములను గ్రహించి, బంగారుపేరాదిని శిశువులకు కంఠమునందు ధరింపజేయవలయును. అథర్వవేద విదులగు మహర్షులచే మన్త్రీకృతములగు యంత్రములను ధరింపజేయవలయును. ప్రశస్తములగు జీవకము, ఋషభకము మొదలైన ఓషధులను శిశువులకు పెట్టవలయును.

ఇట్టి మణిమంత్రౌషధులను ధరింపజేయుటచే శిశువులకు ఆరోగ్యము కలుగును. దృష్టిదోషము, ముట్టుదోషము, పక్షిబాధలు మొదలగు ఉపద్రవములు రాకుండనుండును. మణులకేశ్వరులగు నవరత్నముల [illegible] [illegible] పులిగోరులను, యేనుగుదంతమును, ముత్యపుచిప్పలను, చిన్నచిన్న శంఖములను, శిశువులు మొదలు పెద్దవారివరకు ధరియించుచుండుట ప్రస్తుతకాలమున కూడను చూచుచున్నాము.

ఉపచార క్రమము

సూ. బాలం పునర్గాత్ర సుఖం గృహ్ణీయాన్న చైనం తర్జయేత్ సహసా న ప్రతిబోధయేద్విత్రాసభయాత్. సహసా నాపహరేదుత్క్షిపేద్వా [illegible] [illegible] భయాత్ నోపవేశయేత్ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] నిత్యము [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] గ్రహ [illegible] [illegible] [illegible] రక్షేత్. సు. శా.

శరీరమునకు బాధ (నొప్పి) కలుగకుండ శిశువును మెల్లగ ఎత్తికొనవలయును. శిశువును భయపెట్టరాదు. శిశువు నిద్రించునపుడు హఠాత్తుగా (ఓకపాటున) నిద్రలేపిన భయపడును గాన నిద్రించునపుడు శిశువును లేపరాదు. శిశువును ఆకస్మికముగా (హఠాత్తుగా) ఎత్తిన భయపడును గాన ఎత్తరాదు. శిశువును పైకి ఎగురవేసిన వాతాదిదోషములకు వైకల్యము కలుగును గాన పైకెగుర వేయరాదు. స్థిరముగా కూర్చుండుట కలవాటు పడినప్పుడే గాని లేనిచో [illegible] కూర్చుండబెట్టరాదు. ఇందువలన శిశువునకు [illegible] [illegible] (అవగా [illegible] గాలి, ఎండ, [illegible] [illegible] [illegible] [illegible]

తగులుకల్ప్రదేశము గ్రంథివారి మొదలగువారియందు శిశువునుంచరాదు [illegible] [illegible] [illegible] [illegible] సంబంధము కలుగకుండునట్లుగ శిశువును సంరక్షించుచుండవలయును.

శ్లో॥ [illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible]. అ. సం.

అనుకూలమైన ప్రదేశమందైనను, అచ్చాదనము లేనిచోట, మిట్టపల్లములుగ నుండునట్టి: ఎండతీవ్రము, గాలి, దుమ్ము, పొగ, నీళ్లు, మిట్టయందు శిశువును విడువరాదు.

సూ. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible].

ఎండతీక్ష్ణమయిన తగ్గినపిమ్మట సాయంకాలమున చక్కగా గాలితో శుభ్రము చేయబడిన పట్టుమొదలగు బట్టలతోడి, శ్రీగంధము అగరు మొదలగు సువాసనగల ద్రవ్యములచే ధూపము వేసి వస్త్రములు గట్టి యెత్తుకొని శిశువును బయలుగాలికి తిరుగునట్లు చేయవలయును.

సూ. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] కుమారస్య [illegible] [illegible] [illegible] స్యాత్. చ. శా.

శిశువును భయపెట్టుట మంచిదికాదు. భయపెట్టుటకై బూచివాడు వచ్చేను దొంగవచ్చేను దయ్యమున్నది. అని చెప్పి బెదరించరాదు. వీటివలన శిశువువెక్కుటయు భయపడుటయు కలుగుటయు సంభవించును. అన్నము తినునప్పుడిటువంటి మాటలు చెప్పినచో అన్నము తినకపోవుటయు లక్ష్యము చేయకపోవుటయు కూడ కలుగును.

ఇక్కడికను పిల్లలాడుకొనుట కెటువంటి వస్తువు లేర్పఱచవలసినదియు ఎటువంటి వాహనముల పై శిశువుల నెక్కుట లేర్పఱచవలసినదియు, విస్తరముగా చర్చింపబడినదిగాని గ్రన్థవిస్తర భీతి చెప్పుటచే విరమించితిని, శిశుపోషణము సామాన్యమగు పనికాదు. శిశువును ఆరోగ్యముగను బహుజాగరూకతతో కాపాడవలయును. లేనిచో భావిజీవిత సౌభాగ్య సౌధమునకు గట్టిపునాదివేయబడదు. పాశ్చాత్యవిద్యాసారము భారతీయవిద్యా గౌరవమును, ఆధ్యాత్మిక వివేచనాబుద్ధిబలమును, ఆత్మరక్షణ శక్తియు ఆరోగ్యపాలనము పాశక్తియు శిశువుల కలవఱచకున్నచో జాతీయ గౌరవముగ నిలుపుటకు వంకయము లేదు.

విద్యాభ్యాసము

సూ. శక్తిమన్తం చైనం జ్ఞాత్వా యథావర్ణం విద్యాం గ్రాహయేత్. సు. శా.

శిశువునకు విద్యాగ్రహణాదిశక్తి కలిగినది తెలిసికొని వర్ణానుసారముగ విద్యాభ్యాసము చేయించవలయును.

శిశువునకు బుద్ధి మేధాయుష్య బలములు కలుగుటకుగా నుపయోగించవలసిన ఔషధములు

శ్లో॥ సౌవర్ణం [illegible] శంఖచూర్ణం [illegible] [illegible]
మత్స్యాక్షకం [illegible] [illegible] [illegible]
అర్కపుష్పీ మధుఘృతం చూర్ణితం కనకం వచా
హేమచూర్ణాని కైడర్య [illegible] [illegible]
చత్వారో [illegible] [illegible] [illegible] [illegible]
కుమారాణాం వపుర్మేధా బలబుద్ధివివర్ధనాః. సు. శా.

(౧) బంగారుభస్మము, ముత్యపుచిప్పభస్మము, చెంగల్వకోష్ఠు, అతిమధురము, వసపీటిచూర్ణము నేతిలో కలిపిగాని;

(౨) తావరగంటె సమూలచూర్ణము, శంఖపుష్పి (దీనినే తెల్లచప్పిడి అని వాడుదురు) దేవకాంచనము, వీటిచూర్ణమును తేనె, నెయ్యి దీనితో కలిపిగాని;

(౩) అర్కపుష్పి (దీనినే [illegible] యందురు) బంగారుభస్మము, వస, వీటి చూర్ణమును తేనె, నెయ్యి వీటిలో కలిపిగాని,

(౪) బంగారుభస్మము, [illegible], తెల్లగలిజేరు వీటిచూర్ణమును తేనె, నెయ్యి వీటిలో కలిపిగాని పిల్లలకు నాకించిన శరీరము, మేధ, బుద్ధి, బలము అభివృద్ధి చెందును.

[illegible]

([illegible])

శ్లో॥ [illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible]. అ. సం.

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ([illegible]) [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] (ఒక సంవత్సరము వరకు) [illegible].

[illegible] [illegible]

జిల్లాల వార్తలు

మహబూబునగరము తాలూకా వార్తలు

ఒక విశేషవరుడు

ఎలుకలు పడుట

హైతాలూకాలో చేరిన మా పెద్ద [illegible] గ్రామములో సుమారు రెండురోజుల క్రిందట యిద్దరిమనుష్యులయింట్లలో ఎలుకలుపడెను, ఎలుకలు రెండుమూడు రోజులు పడినయింటిలోనే వుండెను, అవిగుంపులుగా రెండుమూడు [illegible] పడిచనిపోవుచుండెను, మాగ్రామములో యింటివారు [illegible] ప్రాణభయముతో పూర్వోక్త కొన్నిరోజులు బైట పోరవైచిరి. పడిన రెండుమూడు రోజులవరకు గ్రామోద్యోగి పటేలుగారికి తెలిసెను. వారువచ్చి ఎలుకలుపడిన యిండ్లు పూర్వోక్త వారలచేసినవారిని [illegible] ఎలుకలు పడిన [illegible] [illegible]

స్థానికము

[illegible] ప్రబలిన మశూచివ్యాధి [illegible] [illegible] మహబూబునగర జిల్లా ఆరోగ్యశాఖాధికారులు యీవిషయమును గమనించెదరుగాక.

విద్యార్థి భజనమండలి యొక్క నవేదిప వసంగల్లు

ఈసంవత్సరము [illegible] మరియు మా [illegible] సుబ్బారావుగార్ల ప్రయత్నఫలితముగ స్థాపించబడియెను. [illegible] విద్యార్థి సంఘమునకు [illegible] ఆసంవత్సరము [illegible] సమాజము విచ్ఛిన్నమైపోయెను.


గతేడాది సంవత్సరమున [illegible] సంబంధము కలిగెను. [illegible] మా [illegible] ప్రోత్సాహమువల్ల దీనినిమరల [illegible] ప్రయత్నము లు [illegible] బడెను. మా [illegible] బాంధవులకు [illegible] నారాయణరావుగారు [illegible] సంఘమును స్థాపించిరి. ఆప్తసమయమున, యీసంవత్సరము విద్యార్థులకు [illegible] సంతోషపరచి. సంఘము [illegible] సూర్యనారాయణ రావుగారి అధ్యక్షతక్రింద స్థాపించబడియె [illegible] సంఘము రాజకీయపథము న బోవాగెను. గాంధీ జన్మదినోత్సవమును ప్రదర్శించెను. [illegible] ప్రయత్నమువల్ల, ఏసంఘము [illegible] రాజకీయములయందు [illegible] మాతృ [illegible] పురజనుల దయవల్ల [illegible]

కొంటిమి. ఆసంవత్సరము దేశసౌభ్రాతృమువకును, దేశీయ సౌభ్రాతృత్వమునకును, జాతీయ సౌభాగ్యమునకును, సాంఘిక పోషణమున కనేక విషయములు విపులముగ చర్చింపబడియెను భగవత్కృపావిశేషమున నాసంవత్సరము సమాజము జయప్రదముగ ముగిసెను.

గతేడాది సంవత్సరమున యీసంఘము మరల [illegible] వ తారీఖున మా॥ ఆనంతరావు దేశముఖుగారి అధ్యక్షతక్రింద స్థాపించబడియెను॥ కొమనగిరి భూపాలురావుగారు కార్యదర్శులుగను, వాసుదేవరావుగారు సంయుక్త కార్యదర్శులుగను ఎన్నుకొనబడిరి ఈతడవ మండలి యాదర్శములు విద్యార్థుల [illegible] కలిగించుటయై యుండెను. ఇంతేకాక [illegible] మాట్లాడవలెనియు నిబంధనము సవరించి, ముఖ్యముగ నాంధ్రమున [illegible] రాజభాషయగు మరియు దేశభాషయగు హిందియందును [illegible] ఇంగ్లీషునందును సంభాషింపవచ్చునని వ్రాయబడెను. ఈసంవత్సరము, ముఖ్యముగ హిందూమతము సాంఘిక విద్వేషములనుగురించి చర్చింపబడుచుండెను. ఈసంవత్సరము [illegible] విద్యార్థులచేత [illegible] నాలుగు సత్యనారాయణ వ్రతము లాచరింపబడెను.

[illegible] ఇరువదియవ [illegible] వ్రతమాచరించిరి. [illegible] కాని యేకనిగాడో [illegible] ప్రాయములను మాకశాఖాలాధ్యక్షులు [illegible] సమ్మర్పించి పలువిధముల హితోపదేశములు [illegible] ముడికిపోవుచుండెను వారిహితోపదేశములు, [illegible] హృదయమును తెలుసుకొ [illegible] విద్యార్థుల [illegible] మండలికివచ్చుట మానివేసిరి. [illegible] వత్సరద్వయ [illegible] అనేకవిఘ్నముల [illegible] [illegible]

ఈసంవత్సరముమాత్రము [illegible] నడచుచునే యున్నది. [illegible] చాలా వైభవముగ [illegible] [illegible] బైటికి [illegible] ఉన్నప్పటి



కిర్లోస్కర్ పంపులు

అవి చిన్నవియు పెద్దవియు పలురకములు పలువురికోరికలకు తగినట్లు అనేకములు చేయబడియున్నవి. [illegible]

ఇండియా అంతటను వేలకొలది ఉపయోగింపబడుచున్నవి

[illegible]
కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్
కిర్లోస్కర్వాడి, (జిల్లా సతారా).

Kirloskar

గొప్ప అపూర్వ తెలుగు నాటక ప్రదర్శనము — రాజమండ్రి హిందూ నాటక సమాజమువారిచే

[illegible] (రాజా నాగన్న దేవిడి)

హిందూసినిమా హాలులో శనివారము [illegible] ౨౪ తేది

కాలేజిగరల్

ఆక్టర్లు:—

కాలేజిగరల్:—B. A. మిస్. [illegible]
కలెక్టర్ I. C. S.—M. R. శాస్త్రి
[illegible] రాజేశ్వరి:—మిస్. రాజ్యం
మూర్తి B. A.—R. గోపాలరావు.

ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్

స్థాపితము 1923

హైదరాబాదు బ్రాంచి ఎడ్వైజరీబోర్డు మెంబర్లు:—

(1) దివాన్‌బహద్దుర్ ఎస్. అరవముదయ్యంగారు (చైర్మన్)
(2) ధర్మవీర్ వామన్నాయక్‌గారు
(3) దేశముఖు పింగిలి కోదండరామరెడ్డిగారు
(4) మిస. డి. ఇటాలియాగారు
(5) సేట్. బలదేవదాస్‌గారు

డిపాజిట్లమీద వడ్డీరేట్ల వివరము:—

కలారు సేవింగ్సు బ్యాంకు ఎకౌంట్లు	నూటికి	రూ. ౩½
హాలీ సేవింగ్సు బ్యాంకు ఎకౌంట్లు	,,	,, ౩
కలారు కరెంటు ఎకౌంట్లు	,,	,, ౨
హాలీకరెంటుఎకౌంట్లు	,,	,, ౨
ఫిక్సడ్ డిపాజిట్లు ౧ మాసమునకు	,,	,, ౩
,, ౬ మాసములకు	,,	,, ౩½
,, ౯ మాసములకు	,,	,, ౩½
,, ౧౨ మాసములకు	,,	,, ౩½

రావుల సుబ్బారావు
(ఏజంటు)

భారతీయంగ్లు

...న్ని తమ ఆరోగ్యము ... అభిమానము కోరలయును. ... ప్రాముకొనవలయును. కార్య ... మరియు క్రొంగ్రొత్త ... సంగ్రహవర్ధనము కోరలని యుండును. క్రమముగా ... సంఘముల సహాయము నిష్పక్షపాత ప్రేమ ... వీరి ... ఆకర్షణము దీనిపై మాకు విచారము లేదు. ... సమయములందు ప్రజాపుర వ్యాయవాదులు, ... సగ్గి తపస్సేలుడాముగాను నిరాకరించక ... మొదట్లు కృతార్థుల గావించిరి.

ఈ సంవత్సరము సంఘ విచ్ఛేదమునకు కారణములు ... చేత ఏర్పడునని కోరు. ఎలన కొందరు సాం ... విద్యార్థి సామాన్యముగను. మండలియొక్క నిముఖల వ్యాపింపజేసినారు. మొదట నిరంకుశత్వ మడుగం టవలయు. పైనను వ్యాసలయభిరుచి నభివృద్ధి నొందవలయు. ... యొక్క పురజనుల ప్రేమ గౌరవములు మ మ్మ పొందవలయు.

గ్రంథాలయము వారు మాకొనర్చిన మేలువర్ణనాతీతము వారన్ని విధముల మాకు సహాయపడుచుండిరి. పరిగలరని మా వ్యాసము చెప్పుచున్నది, పోయినసంవత్సరము దీపావళీ వ్యాసరచన పోటీపరీక్ష యేర్పరచి మమ్ము బహూకరించిరి. యీ సంవత్సరముకూడ వక్తృత్వపోటీపరీక్ష యేర్పరచి రూ ౧౦,౫,౫,౪ ల బహుమతులనివ్వ వాగ్దాన మొనర్చియుండిరి. త్వరలో దాని నెరవేర్చి విద్యార్థులకుత్సాహము కలిగింతురని యాశించుచున్నాము. ఇట్టినేక ... యమూల్యములను సగుననేకములొనర్చిన ఈగ్రంథాలయము వారికి మా మనఃపూర్వక వందనశతంబు లర్పించుచున్నాము. మరియు యీగ్రంథాలయ మభివృద్ధి జెంది చిరస్థాయి యైనాకయని విద్యార్థులందరి కెంతముగ ప్రార్థించుచున్నారు.

మహారాజశ్రీ గోవిందరావు తహస్సీల్దారుగారికరుణ మాపై ... ప్రకటించు నాగెను, వారేకవి ధముల మాకు సహాయ మొనర్చిరి. ... పత్రిక ... సంతోషించుచున్నారి ... పరమేశ్వరుడువారి ... విద్యార్థులందరి మా కృతజ్ఞతాంకముగ ప్రార్థించుచున్నయది.

ఇట్లు
కే. వి. భూపాలరావు
ఇంటర్మీడియేటు సీనియర్
వరంగల్ ఆర్గనైజర్

నిజాంరాష్ట్రీయుల మొఱలు

వరంగల్లు ఆంజనేయ దేవాలయ స్థితులు

(ఒక విలేఖకుడు)

వరంగల్లు; ౨౫-౪-౧౯౩౪

(1) వరంగల్ వత్తులేటుబాజారులో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయమున్నది. ఈదేవాలయము సన్ ౧౩౦౦ ఫసలీ పూర్వము గాంజి కోదండరావు (తహశ్శీలుదారు తాలూకా వరంగల్) గారి సహోదరులైన గాంజి రాంచంద రావుగారిచే ప్రతిష్ఠింపబడినది. ఈఆంజనేయ దేవాలయము పేర వరంగల్లునవున్న ధాన్యము బంగ్లనుండి ముకీటియు మా మూలుండెను. ఈమామూలు వాదావు (౩-౫-౩౪) సంవత్సరముల ... వచ్చెను. ఇటీవల కొన్ని మార్పు లనుంచి ఆంజనేయస్వామికి వచ్చునట్టి ధర్మభుక్తులు స్వామి వారి ... ఇతరదేవాలయ కార్యములలో వ్యయపెట్టుచున్నారో తెలియకున్నది. ప్రస్తుతము ఆంజనేయ దేవాలయము ... దేవాలయము ప్రాంతము గోడలు పడిపోయినవి. దేవాలయ ... భూమి ఇతరులు ఆక్రమించినారు. దేవాలయము ... న్యాయశాస్త్రమును అనుసరించి ధర్మ ఖర్చులు ... మహారాజుల దేవాలయము పరమ్మతులు నిత్యనైవేద్య దీపారాధన మొదలుగాగల కైంకర్యములు జరుపవలసిన విధియైయున్నది. కావున యీ తాలూకావరకు ఆంజనేయస్వామిపేర యెంతధర్మఖర్చు ధర్మకర్తలవద్ద నిలువ యున్నదో అట్టి ఆదాయమునుండి స్వామివారి కైంకర్యములు, దేవాలయము మరమ్మతులు ఇతర దేవాలయములలో ఏకీలగా జరుపుచున్నారో ఆదేరీతిగా ఆంజనేయాలయములో జరుగునట్లు యేర్పాటుచేసినయెడల వరంగల్ పట్టణ సాహుకారులకు నిరంతరము శాశ్వతముగా నుండగలదు. లేనియెడల ప్రభుత్వము వారితో విజ్ఞాపనచేసుకొని తగురీతి బందోబస్తు చేయించబడవచ్చును.

హైదరాబాదు

బజారుధరలు

(కోడారపు లక్ష్మీనరసయ్య ఉస్మాన్‌గంజ)

3—5—1934

		రు	అ
గోధుమలు -జెలాల్యా మొదలుపల్లా1కి		రు12	అ 8
	వరకు	13	0
బియ్యము —దొడ్డువి	మొ	10	12
	వరకు	11	8
,, నానకరాంలు కొత్తవి	మొ	11	4
	వరకు	12	0
డిటో	పాతవి మొ	12	0
	వరకు	12	8
,, క్రిచిసాంబారులు	కొత్తవి,,	11	12
డిటో	పాతవి	14	0
,, రామసాగరాలు	కొత్తవి	10	8
డిటో	పాతవి	11	12
పిచోడీలు	మొదలు	22	0
కందులు	పెద్దవి	9	4
	చిన్నవి	8	8
కందిపప్పు	పెద్దది	13	0
	చిన్నది	12	0
పచ్చపెసలు		8	4
పెసలపప్పు		12	8
నల్లపెసలు		5	4
మినుములు		7	0
మినప పప్పు			4
ఉలవలు		4	2
జొన్నలు		7	8
శిరిసెనగలు		11	0
ఉప్పు		3	4
తవుడు		3	0
పత్తి గింజలు	మొ	6	0
అలచందలు		7	0
డిటో	వరకు	7	4
అనుములు		6	0
బటానాలు		6	12
	వరకు	4	0
బెల్లము		14	0
ఎఱ్ఱచక్కెర		14	0
	వరకు	15	0
వేరుసెనగ గింజలు	చిన్నవి మొ	8	0
పసుపు		13	0
	వరకు	14	0
మిరపకాయలు	మొదలు	50	0
	వరకు	60	0
చింతపండు	మొ	6	8
	వరకు	7	12
మెంతులు మంచివి 16 సేర్లకు		1	7
అల్లం 12 సేర్లకు	మొదలు		14
	వరకు	1	0
వేరుశెనగనూనె	శె 12 క	2	1
నెయ్యి	శె 40క	31	0
తెల్లగడ్డలు	మొ శె 12 క	1	4
	వరకు	1	8
ఎఱ్ఱగడ్డలు పల్లా1కి	మొ	4	0
	వరకు	4	8
మిస్రిదానా చక్కెర	దొడ్డది	13	10
సెనగలు	మొ	9	5
సెనగపప్పు	మొ	21	0

హాలీ కల్దారు మారకము

(మిస్టర్ జి రఘునాథ్‌మల్ బ్యాంకర్ చెట)


2—5—1934

నూరు కల్దారు రూపాయల కొనగోలు
ధర హాలి రూ ౧౧౮ ౧౪ ౦
నూరు కల్దారు రూపాయల అమ్మకపు
ధర హాలీ రూ ౧౧౮ ౧౧ ౦

కావలయును

విక్టోరియా మిమోరియల్ అర్ఫనేజ సరూరున గరుస్కూలుకు ఇద్దరు ఉపాధ్యాయులు కావలయున. నెల ౧కి 30 నుంచి ౩౦ రూపాయలవరకు గ్రేడు యివ్వబడును హిందువుల ఆడపిల్లలు మొగపిల్లలకు తెనుగు శాస్త్రము మతబోధన మొదటితరగతి నుంచి నాల్గవతరగతివరకు నేర్పగల ముల్కీ కావలెను. వయస్సు ౪౦ సంవత్సరముల లోగ నుండవలెను అర్జీలో యెంతవరకు జ్ఞానము యేమతము తెలుపవలెన. ఉపాధ్యాయునికి యిచ్చట యిల్లు యివ్వబడును. అర్జీలు మొహతమిమ్ అఫీసుకు ఖుర్దాద్ నెల ౩౦ వ తేది ౧౩౪౩ ఫసలీ లోగ రావలయున.

స యి అలికన్ మొహతమిమ్



నిజాంప్రభుసేనల నాయకుడు

శ్రీ ఘ న నిజాంప్రభువుగారి సేనలకు నాయకుడుగా నియమింపబడిన యువరాజా అజంజాబహద్దరుగారు కాశ్మీరమునుండి తిరిగివచ్చినతర్వాత అగస్టునెలలో తమకొత్త అధికారమును స్వీకరించగలరు

యువరాజాగారికి సలహానిచ్చుటకు ఇద్దరు సైనికాధికారులుందురు ఇప్పుడు సైనికశాఖా కార్యదర్శియగు నవాబ్ సమదేయార్జంగ్ బహదర్ గారున వంతియు కల్నల్ పి ఆర్ లేనుగారును సలహా అధికారులుగా గ్రహింపబడినారు కల్నల్ లేనుగారు హాజరులో లేనపుడు డబ్లు ఏ జేమ్సుగారు వారిస్థానమున పనిచెయగలరు

హైద్రాబాదులో మొహరం పండుగ

శాంతముగా జరిగిపోవుట

హైదరాబాదులోను సికింద్రాబాదులోను మొహరం పండుగ శాంతముగా జరిగిపోయెను ఖుర్దాదు ౨౦ వ తేది నాడు సుమారు ౯ గం ౩౦ ని లకు చౌమహల్లాలో ఉత్సవమునకు శ్రీ ఘ న నిజాంప్రభువుగారు వచ్చిరి ౧౧ గంటలకు కింగ్‌కోటి రాజనగరమునకు వెళ్లిరి ౨౧ వ తేది ఉదయము దివాణ్ దేవిడీలో నవాబ్ సాలార్జంగు బహదర్ గారి భవనమునకు పోయిరి

సాయంకాలము బీబీ అలం ఉత్సవమును చూచి తర్వాత సికింద్రాబాదులో కర్బలా మైదానమునకు పోయిరి అక్కడ ఉత్సవములను చూచిరి

సికింద్రాబాదులోను మొహరం సందర్భమున పోలీసు ఏర్పాట్లు సంతృప్తికరముగా నుండెను ఉత్సవములు నిరాడంబరముగా జరిగెను

కొండచిలువను చంపి మేకపిల్లను రక్షించుట

ఒకరోజు సికింద్రాబాదు పట్టణపు పోలీసులలో నొక కానిస్టేబిలగు మణిసింగు సికింద్రాబాదునుండి బేగంపేటకు సైకలుమీదపోవుచు బేగంపేట రైల్వేస్టేషనువద్ద ఒకచిన్న మేకపిల్లయొక్క తలయు ముందరి శరీరమున్నుమాత్రము సమీపములోనున్న ఒకకొండచిలువ నోటినుండి బైటికి కన్పించుచుండుట చూచెను అపాము ఆ మేకపిల్లను అప్పుడేలినుటకై నోటబెట్టుకొనెను మేకపిల్ల ప్రాణ సంరక్షణకై తన్నుకొనుచుండెను మణిసింగుకు జాలివేసెను కానిదగ్గర ఆయుధము లేదయ్యె తలోగా కొందరు అచటచేరిరి మణిసింగు వారిలోనొక కఱ్ఱను దీసుకొని కొండచిలుకపోయి అచటినుండి పాముచచ్చునట్లు ఒకపెద్దబండను నూటిగా దానిపైవేసెను పాము చావగానే మేకపిల్ల బయటపడెను దానికేమియు గాయములుకాలేదు అందువలన అది సుఖముగా తప్పించుకొని పోయెను ఆప్రాంతములో నివసించుచొకడు జరిగిన రెండు సంవత్సరములలో ఎన్నిరోజా మేకపిల్ల లీవిధముగా అకస్మాత్తుగా అదృశ్యమైనవని చెప్పి మణిసింగుగారి దయవల్ల ఇంకమీదట అట్టియుపద్రవము పోయినదని అతించెను

సప్తాహ మహోత్సవము

శ్రీభావనామ సంకి అధికవైశాఖ బ ౪ లు 3 మే ౧౯౩౪ సంకి గురువారమునుండి హైదరాబాద్‌లోని షల్లానుబజారులో హనుమాన్ టేకిడివద్ద జైన ధర్మశాలలో శ్రీవిఠలదాసి భక్తనరసింహము గారిచే సప్తాహ మహోత్సవము జరుపబడునుగాన అందరును దయచేయ ప్రార్థన.

ఇట్లు తమవిధేయులు
సహస్రకోటి విరలనామ సంత
మండలి సభ్యులు

మోటారు ప్రమాదము

కాలిబంజారోడ్డులో జమయత్ నిజాం హాబూటియా కార్యాలయమొద్యోగియగుఒకరి మోటరుకారుదెబ్బతో కింద్రబోయబడిఒకబాలిక స్వల్పలు ౧౫ వ నాడుస్పృహతప్పపడిపోయెను

త...చం...

...[illegible] నుండి ౧౬రు ౧౨ర... ఖుర్దాదు నెలలో క్రొత్తగా చేరు చందాదారులకు సంవత్సరమునకు రు ౪-౦-౦ లకే పత్రిక పంపెదము. మంచి సమయము. ఆల సించినచో తరువాత నిరాశ చెందెదరు

వ్యవస్థాపకుడు.

గోలకొండ పత్రిక

...వారము ... వైశాఖ బహుళ

[illegible]

ఉస్మానాషాహిమిల్లు పనివాండ్రు

ఇప్పటికి మూడునాల్గు సంవత్సరములుగా ప్రపంచము నావరించియున్న ఆర్థికదుస్థితి అనేక వృత్తులకు అత్యాపత్తి కాలము తెచ్చిపెట్టినది. మన భారతదేశమున ఈ దుస్థితివలన యేర్పడిన రెండు అనిష్టఫలములు తక్కినవాటికంటె ఎక్కువగా ప్రజాదృష్టి నాకర్షించుచున్నవి. అవి యేవనగా భూమిసేద్యము వృత్తిగాగలవారికి ధాన్యములధర తగ్గినను భూమిశిస్తులు మొదటతెచ్చుకొనిన ఋణములు చాలావరకు పూర్వమువలెనే యుండుటచేత సంభవించిన దారిద్ర్యము ఒకటి, వ్యాపారము సన్నగిల్లుటచే మిల్లు యజమానులు తమ ఉత్పత్తిని తగ్గించుటవలనగాని లేక పనివాండ్రజీతములు తగ్గించుటద్వారా తమఖర్చునుతగ్గించుటవలనగాని పనివాండ్రమనస్సులకు కష్టమై మిల్లు యజమానులకును పనివాండ్రకును మధ్యసంఘర్షణలేర్పడుట రెండవది.

రెండు తెగలవారి కష్టములు ఒకటేయైనను విద్యలేక, సంఘీభావబలము లేక అభివృద్ధియందు చాలా వెనుకబడియున్న పల్లెరైతుల మూలమున ఆందోళన జరుగుటలేదు. పట్టణములలో మిల్లులలోని పనివాండ్రకు విద్యలేకున్నను శ్రేణియూనియన్లు అనువాటివలన సంఘీభావబలమొకటి అందుబాటులో నుండుటచే వారిమొఱలు ఆందోళనారూపమును ధరించుచున్నవి. ఇపుడు బొంబాయిమిల్లులలో జరుగుచున్న పనివాండ్రసమ్మె ఇందుకు సమీపతమమైన ఉదాహరణము.

ఈ సమ్మెకు బొంబాయిమిల్లులయజమానులు పనివాండ్రజీతములనుతగ్గించబూనుటయే కారణము. ఈసమ్మె ఏప్రిలు ౨౪ వ తేదిప్రారంభమయ్యెను, అంతకంతకు తీవ్రమగుచున్నది. సమ్మెలోచేరనివారిని కొందరు మిల్లులలోపనిచేయుటకుపోవుచుండగా వారిని సమ్మెలోచేరియున్నవారు వారిని నిర్బంధపెట్టుటయు,అందువలన ప్రభుత్వమువారుజోక్యముకల్పించుకొనుటయు,సమ్మెదారులకు అందువలనఆగ్రహముకల్గుటయు——ఈవిధముగాపోలీసులు తుపాకులు కాల్చవలసివచ్చునంతవరకుగూడ పరిస్థితులు విషమించినవి.

ఇటువంటి అనుభవములను గమనించినవారికిప్రస్తుతము ఉస్మానాషాహిమిల్లుయజమానులుపనివాండ్రజీతములు మే ౧ నుండి నూటికి ౧౨½ మొదలు ౨౫వరకు తగ్గింపబడుననియు, కొందరిని తీసివేయ బడుననియు ప్రకటించిననోటీసును రద్దు చేయవలసినదని ఆమిల్లుపనివాండ్రు మ. ఘ. వ. నిజాంప్రభుత్వమువారికి గావించుకొన్న మొఱను ఉభయపక్షములకు అనుకూలము గాపరిష్కరించుటయెంత ముఖ్యావసరమో స్పష్టముకాగలదు. మిల్లుయజమానులకుకష్టములులేవని మేము చెప్పము. ఉస్మానాషాహిమిల్లులకు ప్రస్తుతపుఆర్థికమస్థితివలననేగాక ఈమధ్య వెల్లడియైనకరింబాయ్ మోసమువల్లకూడ చిక్కులేర్పడియున్నవి. అయినను మిల్లుయజమానులుఅనుకూలించుచోపనివాండ్రకును తమకును చిక్కులుకల్గించనట్టిమార్గమేదియైనను కనిపించకపోదనిమాఆశ. అందులోముఖ్యముగాయిల్లుప్రభుత్వమువారె వశమందున్నపుడు పనివాండ్రకష్టములు ఎక్కువశ్రద్ధతో ఆలోచింపబడునని అందరును ఆశింతురు-

సుమారు ౧౦౦౦ మందిపనివాండ్రొక్కసారినిరుద్యోగులై అల్లాడుటయనయెటువంటిదో ఆలోచించుము ఉస్మానాషాహిమిల్లుపనివాండ్రైనను మక్కువకోరలేదు. వరంగల్లులో త్వరలో ప్రారంభింపబడనున్న ఆజంజాహిమిల్లునిర్మాణము పూర్తియగువరకు మాత్రమే క్రొత్తనోటీసు అమలుపరుచవద్దనివారు ఈమాత్రము పనివాండ్రకోరికను ప్రభుత్వమువారు నిరాకరింతురని మేము తలచజాలము సంపూర్ణముగా వారికోరిక నాదరింపజాలకున్నను వారికిసోద్యోకముగాని అసంపూర్ణమైనజీవనముగాని సంపాదింపకుండునట్లు ప్రభుత్వమువారు పరిష్కరించిన,మన నిజాంరాష్ట్రము బ్రిటిషుయిండియాకు ఆదర్శముకాగలదు.

ఉస్మానాషాహి మిల్లులో పనివాండ్ర జీతముల తగ్గింపు

ప్రభుత్వమునకు పనివాండ్ర మొఱ

ఉస్మానాషాహి మిల్లు అధికారులు మే నెల ౧ వతేదినుండి పనివాండ్ర జీతములలో నూటికి ౧౨½ మొదలు ౨౫ వఱకు తగ్గింపుచేయదలచియు, రాత్రిపనిని లేకుండ చేయదలచియు మిల్లుగేటుమీద ఆ విషయమును బహిరంగముగా ప్రకటించుటకై నోటీసు నొకదానిని అంటించిరి పనివాండ్ర సంఘమునుండి ఆనోటీసును రద్దుచేయించవలసినదిగ మ. ఘ. వ. నిజాం ప్రభుత్వమువారికి విన్నపమొకటి పోయినది.

రాత్రి పనిలేకుండ జేయుటవలన అధమపక్షము వేయిమంది పనివాండ్రకైనను ఉద్యోగము తొలగుననియు కొబట్టి రాత్రిపనిలేకుండ జేయుటను వెంటనే అమలుపరుచక ప్రస్తుతము వరంగల్లులో కట్టింపబడుచున్న ఆజంజాహి మిల్లు పని పూర్తియగువరకు జరుపుమండని చెప్పినచో, అమిల్లు త్వరలో నే పని ప్రారంభించవచ్చునని తెలిసినందు కొబట్టి అప్పటికే రాత్రి పని తీసివేసినను అందువల్ల పనిపోయినవారు క్రొత్తమిల్లులో చేరుటకు వీలుండుననియు పనివాండ్రు మొఱపెట్టుకొనిరి

అని ఏప్రిలు ౨౭ వ తేదినాటి అసోసియేటెడు ప్రెస్సువార్త తెల్పుచున్నది

౨౫ అడుగుల యెత్తునుండి పడుట

వరసయ్య అను తెలదారి ౨౫ యేండ్ల వయస్సుగలవాడు సుమారు ౯ రోజులక్రిందట సుల్తానుబజారులో జామ్మామసీదుపైన ౨౫ అడుగుల యెత్తుభాగములో పనిచేయుచు అచటనుండి కాలుజారి క్రిందపడెను అతనికి బలమైనగాయములు తగిలినందున పోలీసువారు అతనిని ఆసుపత్రికి గొంపోయిరి.

బులెటిన్

ఉద్యోగ విషయములు

ఆర్థికశాఖా కార్యదర్శి యగు నవాబ్ ఫకరియార్జంగ్ బహాదరు గారికి ౨ నెలల సెలవు ఇవ్వబడినది.

వరంగల్లు సూబేదారిగారి సిఫారసుపై మహారాజా సర్ కిషన్ ప్రసాద్ బహాదర్ గారు ఆదిలాబాదు అవ్వల్ తాలూకుదారగు ఖాజీ జైనులాబుద్దీన్ సాహెబ్, హెచ్ సి. యస్ గారికి ఏప్రిల్ ౨౫ వ తేదినుండి ౧ నెల రోజులు సెలవిచ్చిరి ఆమీర్ అలీఖాన్ హెచ్ సి యస్ దువ్వం తాలూకాదార్, నిర్మల్ గారు వారిస్థానమున పనిచేయుదురు.

హైదరాబాదు హైకోర్టువారి శిఫారసుపై నవాబ్ ఫకరుల్ ముల్క్ బహాదర్ గారి జాగీరులో మున్సిఫ్ అగు సఫ్దర్ హుసేన్ గారి ఉద్యోగకాల పరిమితి మరియొక సంవత్సరము ఎక్కువచేయబడినది

హైదరాబాదు హైకోర్టువారి శిఫారసు పై ప్రభుత్వ న్యాయశాఖామంత్రివర్యుడు నవాబ్ ఖాన్ ఖానాబహాదర్ గారి జాగిరు కమిషనరగు సయ్యద్ అస్గర్ హుసేన్ గారికి ఆ పదవి ఖాయముచేసిరి

ఉస్మానాబాదుజిల్లా కలెక్టరు మొహమదమీర్ గారికి భూమ్యాదాయశాఖామంత్రివర్యుడు మూడు నెలల సెలవునిచ్చిరి, సెలవును ఎప్పుడైనను అప్పుడే ఉపయోగించుకొనవచ్చును

యలెక్ట్రిసిటీశాఖయొక్క డైరక్టరగు ఆర్ యల్ గాలైంగ్ గారికి ఉద్యోగకాలపరిమితి మరియొక సంవత్సరము హెచ్చింపబడినది

సూర్యాపేట తహసీల్దారగు ఆలీముద్దీన్ ఖాన్ గారి ఉద్యోగకాల పరిమితి గతఫిబ్రవరి ౧౮ వ తేది నుండి ఒక సంవత్సరకాలము వరకు హెచ్చింపబడినది

గుల్బర్గాజిల్లా అవ్వల్ తాలూకాదారుగారికి మే ౧ వ తారీఖునుండి ఒక నెల సెలవుమంజూరి చేయబడెను, వారిస్థానమున కరీంనగర్ డివిజనల్ ఆఫీసరగు సయ్యదలీ అస్గర్ బిల్ గ్రామిగారు పనిచేయుదురు

నల్గొండజిల్లా మేజిస్ట్రేటుగారి శిఫారసుపై ప్రభుత్వమువారు పరమానందదాస్, జాగీర్దారుగారికి కూలూర మండపల్లి మొదలగు గ్రామములలో ఎవరును తమవని అడుగనిసొత్తును వశపరచుకొనుటకు అనుమతి నిచ్చినారు ఇదేవిధముగా ... రంగపల్లి, మొదలగు గ్రామములలో ఎవరుగాని తమదని అడుగనిసొత్తును వశపరచుకొనుటకు ... జాగీర్దారుగారికి అనుమతి నిచ్చినారు

హైకోర్టువారి శిఫారసుపై మీర్జా ముర్తుజాబేగు, ఆడిషనల్ మేజిస్ట్రేటు ... గారికి ... వ్యవహారములను విచారించు అధికారమొసంగబడినది,

గులాంమహమ్మద్ కురేషి, (డిప్యూటీ కార్యదర్శి, రెవిన్యూశాఖ)గారు అబ్కారీశాఖను చేరుచున్న కారణమైన రెవిన్యూశాఖకు బద్రుద్దీన్ బాజిం, కోర్టువార్డ్సు గారువత్తురు.

నిజాంసాగరు అభివృద్ధికార్యాలయము (డెవలప్మెంటు ఆఫీసు) యొక్క పర్సనల్ అసిస్టెంటు గారిని భూమ్యాదాయశాఖవారు నిజామాబాదు లోకల్ ఫండు కమిటీకార్యదర్శిగా నియమించినారు

నవాబ్ ఫకరుల్ ముల్క్ బహాదరు గారి జాగీరులో మున్సిఫ్ మేజిస్ట్రేటు అగు సయ్యద్ సర్ఫరాజ్ హుసేన్ గారి ఉద్యోగకాలము ఒకసంవత్సరము వరకు హెచ్చింపబడినది

బులెటిన్

నిషేధ, బహిష్కారములు

హైదరాబాదు సంస్థానములో ఎక్కడైగాని ,నాక్షత్ర విష్ణు, అనుమతియాళ పుస్తకము కనబడినచో అదినిషిద్ధమగుటచే ప్రభుత్వము వారి వశము చేసికొనబడును,

,,రామాయణ సీతాస్వయంవరము ఫిలిం నిజాము రాష్ట్రమందంతటయు నిషేధింపబడినది.

బులెటిన్

మురికిపల్లె దేశములశుద్ధి

హైదరాబాదుపై యం. సి. యెు, వారు డాక్టరు వీ. సి. అబ్రహాంగారి నాయకత్వమున సంఘగొందులను పరిశుద్ధి చేయుపనికి పూనుకొని చురుకుగా పనిచేయుచున్నారు మొదట ...పల్లెమండిలో పని ప్రారంభించిరి ప్రస్తుతమునను బస్తీ బాలురకు టీకాలు వేయుట ఆటలు నేర్పుట జరుగుచున్నవి త్రాగుటకు-నీటివసతులు కల్పించుటకై ఏర్పాట్లు జరుగుచున్నవి. త్వరలో రాత్రిపాఠశాలయొకటి పెట్టించబడనున్నది. ఆరోగ్యమును గురించియు మితపానమునుగురించియు లాంతరుప్రదర్శనము ద్వారా ఉపన్యాసము లియబడుచున్నవి. బస్తీలో ప్రజలును అనుకూలించి పనిచేయుటయే విశేషము.

బులెటిన్

[illegible]రోజు నల్గురు విఖ్యాత దాక్షిణాత్యులు

సర్ శ్రీ శంకరనాయరు గారు ఏప్రిలు ౨౪ వ తేది, పొద్దున్న [illegible] గారును వారి అల్లుడగు జస్టిస్ మాధవన్ నాయరుగారును [illegible] స్వర్గస్థులైరి. వీరి మరణవార్తను వీరు [illegible] గా [illegible] ప్రకటించుటచే నాయరుగారి [illegible] వర్ణించజాలక ప్రజలు ఆకస్మికముగా [illegible] విషయమును గ్రహించిరి.

వీరు ౧౮౫౭ [illegible] జననమొందిరి. మొదట హైకోర్టు వకీలుగా పనిచేసి తరువాత మదరాసు ప్రభుత్వ న్యాయవాదిగ పనిచేసిరి. [illegible] అడ్వొకేటు జనరలుగాను, హైకోర్టు జడ్జిగాను పనిచేసి [illegible] మదరాసు శాసనసభ్యుడుగా నుండిరి. అమరావతి కాంగ్రెసు మహాసభకు అధ్యక్షత వహించిరి. సెక్రటరీ ఆఫ్ స్టేటు కౌన్సిలు సభ్యులుగా లండనులో యుండిరి. [illegible] సభ్యులుగ నుండిరి. ౧౯౨౫ మొదలు [illegible] నుండియు [illegible] సంయుక్తముగా నుండి [illegible] సెంట్రలు [illegible] దొరతనమువారిచే అధ్యక్షుడుగా నియమింపబడిరి. [illegible] వివాహాది విషయమున వీరికి [illegible]

సర్ సి. వి. కుమారస్వామి శాస్త్రిగారు ఏప్రిలు ౨౪ వ తేది మధ్యాహ్నము ౨-౧/౪ గంటలకు మదరాసులో తమ స్వగృహమున మృతినొందిరి. వీరు ౧౮౭౦ సం॥ జన్మించిరి. వీరి విద్యాభ్యాసము కాగానే హైకోర్టు వకీలుగాను, స్మాలు కాజుకోర్టు జడ్జిగాను, సిటీ సివిలు కోర్టు జడ్జిగాను, గంజాంజిల్లా జడ్జిగాను వరుసగా పనిచేసిరి. ౧౯౧౧ [illegible] నియమింపబడెను. ౧౯౨౦ లో [illegible] నియమితులైరి. ౧౯[illegible] లో ప్రధాన న్యాయమూర్తిగా [illegible] ౧౯౨౦ లో ఉపకార వేతనము పొంది ౧౯[illegible] లో [illegible] సర్ బిరుదు ఇవ్వబడెను.

ఏప్రిలు ౨౪ వ తేది వుదయమున శేషగిరి అయ్యరు [illegible] తమ ఆరోగ్యరక్షణార్థము [illegible] రావుబహద్దరు [illegible] హాజీ సర్ యిస్మాయిలు సేటుగారు [illegible] నొందిరి. వీరు ౧౮౫౫ [illegible] మార్చి ౨౨ తేదిన జననమొందిరి. మైసూరు బ్యాంకిని [illegible] వైరస్ ప్రెసిడెంటు [illegible] కార్యదర్శిగను [illegible] ౧౯౧౬ లో బెంగుళూరులో అనరరీ మేజిస్ట్రేటుగా నుండిరి. మదరాసు శాసనసభలో సభ్యులుగా నుండిరి. ౧౯౧౮ లో ఖాన్‌బహద్దరు బిరుదును, ౧౯౩౦ లో సర్ బిరుదును పొందిరి. వీరు గొప్ప దాతగ విఖ్యాతి కెక్కిరి.

డాక్టరు రంగాచారిగారు ఏప్రిలు ౨౪ వ తేది మధ్యాహ్నము ౩-౩౦/౪ గంటలకు మదరాసులో వారి స్వగృహమున [illegible] వీరు ౧౮౮౨ లో జన్మించిరి. ౧౯౦౫ లో వైద్య [illegible] ౧౯౦౬ లో [illegible] గంజాములో [illegible] సర్జనుగా పనిచేసిరి. ౧౯౧౨ లో మదరాసు మెడికల్ ఆసుపత్రిలో [illegible] సర్జనుగా నియమింపబడిరి. తరువాత జనరల్ ఆసుపత్రిలో సర్జను గానుండిరి. ౧౯౩౦ లో వీరు ప్రభుత్వ సేవనువదలి స్వయముగా వైద్యము చేయుచుండిరి. వీరు మదరాసు రాష్ట్రమునందు శస్త్రచికిత్సలో చాల ప్రసిద్ధినొందిరి. వారిని చూడగానే రోగులకు ఆశ్వాసనము కలుగుచుండెడిది. దీనరోగులయెడ రంగాచారిగారికిగల అపారమైన సానుభూతి వారికిగల గొప్ప ప్రసిద్ధికి ముఖ్య కారణము.

గుడ్డలదిగుమతి ఫిబ్రవరిలో తగ్గుట

బొంబాయిమిల్లు యజమానుల బులెటిన్ ప్రకారము విదేశములు, ముఖ్యముగ జపాను నుండి వచ్చిన గుడ్డలు ఫిబ్రవరిలో క్షీణించుచున్నవి. ఫిబ్రవరిలో 711060 పౌనులు, జనవరిలో 78000 అమెరికానుండి ఫిబ్రవరిలో 178000 పౌనులు, [illegible] జనవరిలో 20,000 పౌనులు, జపాను నుండి ఫిబ్రవరిలో 47000 పౌనులు, జనవరిలో 226000 పౌనులు [illegible] నుండి ఫిబ్రవరిలో 42000 పౌనులు జనవరిలో 128000 పౌనులు

బీహారు పునరుద్ధరణము

బీహారులో నష్టపడిన ప్రాంతములలో నీటి వసతులనే [illegible] జిల్లాసబా శాఖలు విమర్శచేసి కాంగ్రెసు [illegible] చేయుచున్నవి. [illegible] పార్టీలవారు [illegible] చేయుచున్నారు, మధుబాణీచాంపరణ ప్రాంతములలో [illegible] బావులనుండి పూడిక తీయబడినది. దర్భాంగాలో [illegible] బావుల నెంబరు ఇసుక బావులు కట్టించుటకై [illegible] జిల్లాబోర్డువారికి ప్రభుత్వము వారు ౧౫,౦౦౦ రు. అను వదలిరి.

మోసపరలో క్రొత్తబావికి ౫౦౦ పౌనుల కట్టించుటకు దర్భాంగలో కొందరు కొలనులు చాలవరకు పూర్తియైనవి. మధుబాణిలో రూ ౧౫,౦౦౦ లు చంపారణులో రూ ౧౦,౦౦౦ లు, మొంఘిరు జిల్లాలో రూ ౯,౦౦౦ లు ఈ పనులలో పని కుల యేర్పాటుకై పంచిపెట్టబడెను.

పంటభూములను సారవంతముగా చేయుటకు కృషిసల్పబడుచున్నది. ఏప్రిలు ౩వ తేదిలో అంతమగు వారమునకు ౧-౫౩ చోట్ల ఎరువును తయారుచేయు విధానమును రైతులకు నేర్పిరి. ఇసుకదిబ్బలు చేరినస్థలములలో ఎరువులను వేయుపద్ధతిని రైతులకు చూపించుటకు గాను వ్యైస్రాయినిధినుండి రూ ౧౪౮౫౦ లు మంజూరిచేయబడినవి. విత్తనములు ఉచితముగా వేయబడును. [illegible] చేయుట, పొలములలోనుండి యిసుకదీయుట మొదలగుపనులను చేయు ఉద్యోగులు డిసెంబరునెల ఆఖరువరకు పనిచేయుచుండురు. ౩౦౦౦ ఎకరముల భూమిలో ఎరువు వేయవలసియున్నది.

మరియు ఈపనులలో ఇంజనీరులు మున్నగువారికి వైస్రాయినిధినుండి రూ ౧౧-౫౨౦౦ లు ఒసంగబడును

సంస్థానవార్తలు

భావనగరు రైతులకష్టములు

భావనగరు సంస్థానములో జీరా, టప్పాఅను గ్రామములలోని రైతులుచాల కష్టములు అనుభవింప వలసివచ్చినది. భూమియొక్క [illegible] సూర్యాదాయము [illegible] అప్పులకొరకు అదియు నాయము లలోని పొలముకొరకు [illegible] ఇచ్చిన [illegible] రైతులకు [illegible] సంపూర్ణముగా వృథాయగుచుండిరి [illegible] రైతుల స్వాస్థ్యాదాయము [illegible] ఆపదమిక కష్టమగుచున్నది. ఈ కష్టములు [illegible] రూ ౨౦,౦౦౦ లు అగు చున్నవి

వర్షము [illegible] పంటలు సరిగా పండినది [illegible] విచారించవలె పూర్వపు భూమ్యాదాయము [illegible] రాబట్టుకొనబూనుటచేత నష్టపడగ [illegible] అధికమై [illegible] మితముగా వ్యాపించియున్నది. గ్రామ సంస్థానములో కొలుదార్లయొక్క [illegible] వ్యవసాయమునకు [illegible] యుండెగా [illegible] పైమీదను ఎద్దులమీద [illegible] పైమీదను పన్నుచేయు పన్నులవల్ల చాల యిబ్బందికలుగుచున్నది

[illegible] సంస్థానములో [illegible] చెల్లించలేనందువలన ౨౦ మంది [illegible] నాటిపూటలను [illegible] లను వదలుకొనునట్లు [illegible]

సర్దార్ తెవారిగారి శిక్ష

బీహారు భూకంప బాధితుల సాయమునకై నిధివసూలు చేయుటకు మార్చి ౧౯ తేదిన రేవాలో ఏర్పడిన బహిరంగసభలో ప్రసంగించుచుండగా అరెస్టుచేయబడిన సర్దార్ రాజభానుసింగ్ తెవారిజను రేవాసంస్థానపు ప్రసిద్ధజమీందారుయొక్క కేసులో శిక్షవేయబడెను

సర్దార్ తెవారిగారు ఆస్థాన మందురాజశేఖరిగా ౨౩ నెలలకొక్కనను [illegible] సమయమునే సుధాకర్ కోట నుండి విడుదలయగుడెను. [illegible] ౧౦ రోజులలోనే రేవా సంస్థానపు [illegible] ప్రకారము రేవాసంస్థాన పోలీసులచే అరెస్టు చేబడెను

ఆరెస్టు [illegible] సర్దారుతెవారిగారు రేవా సెంట్రలు జైలునకు గొనిపోబడిరి వీరిని జమానతుమీద విడుదల చేయుటకనిచ్చిన అధికారులు తలమొట్టు విడుదల చేయుటకై రేవాసంస్థానపు జిల్లామేజిస్ట్రేటు [illegible] తెవారిగారు నేరమును జైలులోనే విచారణచేసిరి

[illegible] సంస్థానములోని ప్రజలయొక్క ఉత్సాహమును నశింపచేయుటకు సంస్థానమువారు తలపెట్టియున్న ప్రాథత్యము, జులుమ్ మొదలగువాటికి ఎవరు మనసున యీతోదిమందిమైనను వచ్చుట నిజముగా సంతోషించదగిన విషయమే,' అని తెవారిగారు పన్యసించుట ఆతని నేరమని ప్రాసిక్యూషను వారు చెప్పిరి. ,,జులుమ్,, ,,ప్రాథత్వము,, అను మాటల నుపయోగించినందులకై నిందితుడు విచారింపబడెను.

నిందితుడు తాను ఆమాటల నుపయోగించి యుండలేదనియు అందువలన తనకు నేరారోపణ ప్రకారము నేరమును కానియు తెల్పి కొందరు సాక్షులను తెచ్చెను. కాని ఆసాక్షులు కాంగ్రెసువారగుటచేతను నిందితునియొక్క స్నేహితులగుటచేతను, అతనిమీద దయాభావముగలవారగుటచేత వారు నమ్మదగినవారు కారు అని ప్రాసిక్యూషను [illegible] సాక్ష్యములను ఎత్తి నిందితుడు నేరస్థుడని [illegible] మూడుమాసముల శిక్ష ననుభవింపవలసినట్లు తీర్పు చెప్పబడెను

నిందితుని తరఫున కోర్టులో వాదించిన లాల్ [illegible] చెంద్రశేఖర బి. ఏ. ఎమ్ ఎల్ బి గారు రేవా ప్రధానన్యాయస్థానమున అప్పీలుచేయుటకు ఆకోర్టునందే అప్పీలు విచారణ ముగియువరకు కిందికోర్టువారు విధించిన జుర్మానా వసూలు చేయబడకుండునట్లు ఆజ్ఞ యియ్యవలసినదిగ కోరిరి [illegible]

రేవా హెడ్మాస్టరును చంపుటకైన యత్నము

రేవా హైస్కూలు హెడ్మాస్టరు ఆగు శ్రీకృష్ణగారిని చంపుటకు ప్రయత్నించెననునేరము లాల్ పద్మధర సింగ్ అను నతనిపై మోపబడెను. రేవాపట్టణపు డిప్యూటీ మేజిస్ట్రేటుగారు దానిని విచారించుచుండగా కోర్టుభవనము విచారణ ఏటిపరిష్కారముతో ముగియునోయని చూడవచ్చినవారితో నిండియుండెను

సబిన్స్పెక్టరును తొలగించుట

భావల్పూరు సంస్థానములో భావల్‌నగరులో జైలు కావలాను తప్పించుకొని పంజాసింగ్ అను నతని న్యాయత్వమున ౧౧ మంది ఖైదీలు దొంగలు పారిపోవుటచే ఆదొంగలు ఎవరివలనను పట్టుకొనబడిరో ఆపోలీసు సబిన్స్పెక్టరు కొంతకాలముకొరకు ఉద్యోగమునుండి తీసివేయబడెను కొందరు కానిస్టేబిలులు పూర్తిగా తొలగింపబడిరి

దొంగలు ఈ ఏప్రిలు ౧ నాడు పారిపోయిరి [illegible] డు డ్యూటీలోనుండిన కానిస్టేబిలు ఒకనికైద దిగ తెచ్చుకొనుటకై జైలుగేటును తెరచెను [illegible] తెరవగానే లోపలనున్న గుంపంతయు [illegible] బెటకిదూకెను [illegible] వచ్చినవారిలో ఒకడు కానిస్టేబిలు [illegible] తీసికొని అతని జైలులోపలికి త్రోసెను. జైలుమునకని, తక్కిన జైలు అధికారులుయను నిదేగటప్టైక తర్వాత దొంగలు మాల్గానా(స్టోరు రూము) లోనికిపోయి అందులో [illegible] కిన వస్తువంతయు తీసికొనిరి వారు నాడు కొంత్తమంది సామానుకూడ తీసికొనిరి

జైలునుండి వెలికివెడలిన తర్వాత ఆదొంగలు గ్రామములో ఒకడు వచ్చినయొకరు కేకవేయగా అతనిపై తుపాకితో కాల్చిపోయిరి భావల్పూరు కొత్వాలుగారు దొంగలు ఎక్కడ యున్నారో కనిపెట్టుటకై ఆవసరపు పోలీసుదళము నేర్పరచిరి. దొంగలు [illegible] సంస్థానములోనికి తప్పించుకొనిపోయిరని తెలియుచున్నది

క్షయరోగమునకు ఎండచికిత్స.

క్షయరోగము, సంధివాతము మున్నగువ్యాధుల నివారణకు ఆతపస్నాన విధానమును కీర్తిశేషులగు రంజిత్ సింగు గారు కనిపెట్టిరి జునగడు ప్రభువుగారు ప్యారిసునుండి డాక్టర్ జిన్ మెడ్ మ్యూలీయవారిని ఈ విధానమును అమలు పఱచుటకై ఏర్పాట్లు చేయుచున్నారు.

కచ్ సంస్థాన ప్రజా మహాసభ

కచ్ సంస్థాన ప్రభువుగారు తమసంస్థానప్రధానపట్టణములో కచ్ సంస్థానప్రజామహాసభను జరుపనిచ్చి త్వరిమున సంస్థానప్రజలు సంతోషమును పల్పుచున్నారు ఇది సాల్గవ సాంవత్సరికసభా సమయము [illegible] యొక్క విశేషమేమనగా [illegible] యీసభను కలిగించినది

ఈసభనూ వే ఏప్రిలు ౨౧ వ తేదిన జరిగెను. [illegible] అధ్యక్షత వహించి కచ్ సంస్థానపాలనములో ప్రస్తుతమున్న లోపముల నన్నిటిని విమర్శించి వాటిని తొలగించుటకు ఉపాయములను చెప్పిరి ప్రజలకు స్వాతంత్ర్యమును ప్రసాదింప [illegible] కాంగ్రెసు [illegible] సంస్థానాధిపతులు నియమించినవారిని [illegible] శాసనసభలో ఇప్పుడు [illegible] సభ్యులను బదులుగా నేర్పరచబడవలెనని [illegible] ఖండించిరి.

కపూర్తలలో అల్లరి శాంతించెను.

కపూర్తలలో అంతట పరిస్థితులు శాంతించినవని కపూర్తలా సంస్థానపు ప్రధానమంత్రి తంతివార్తవలన తెలియుచున్నది.

సత్యవార్తా ఖండన

[illegible] మంత్రిగారు సంస్థానములో శాంతిని [illegible] మహాసభలో [illegible] రాయభారము [illegible] చున్నారను వదంతులో ఎంతమాత్రము సత్యము లేదని [illegible] జిల్లా మేజస్ట్రేటుగారు ప్రకటించుచున్నారు.

[illegible] స్త్రీలను [illegible] స్త్రీలను [illegible] స్త్రీ [illegible] ప్రతిబంధమును [illegible]

[illegible] నిర్బంధించిరి

సంస్థానములోనుండి బ్రిటిష్ ఇండియాలోకి

పాట్యాల ప్రజానాయకుల [illegible]

[illegible]

విజయనగరం మహారాజా పురుచ్ఛేరి చేరుట

[illegible]

[illegible]

కచ్ వర్తకుల మహాసభ

[illegible]

[illegible]

భగవత్ప్రార్థన ఫలితము!

కొలంబోలో ఒకబౌద్ధ సన్యాసి [illegible] దినములు [illegible] ఒకమేడమీద [illegible] నేను నిరపరాధినని లోకమునకు తెలియు [illegible] భగవంతుని వేడుకొనెనట. వెంటనే మేడపైనిపడగా [illegible] ౧౦ [illegible] ఒక ఆఫీసరు [illegible] చున్నది.

వింతలు విశేషములు

౧౪ ఏండ్లబాలుడు విమానము నడపుట

ఇంగ్లాండులో యాసెక్సులో [illegible] విమానశాలవద్ద [illegible] ౧౪ యేండ్ల బాలుడు [illegible] గంటలలో విమానము నడుపుపద్ధతి నేర్చుకొనెను. అతడు ఒక్కనాడే విమానమును వేయిఅడుల ఎత్తునకు [illegible] తిరిగి మరల నిరుపద్రవముగా క్రిందికి దిగెను. వేలకొలది ప్రజలీ విశేషమును జూచి అభినందించుచుండ ఆ బాలుడు నవ్వుచుండెను.

పదియేండ్ల పిల్ల ౧౨ గం॥ కాలము ఈదుచుండుట

[illegible] విద్యార్థినులు [illegible] చుండెను. [illegible] మధ్యకొంచెము ఈదుకొనుచుపోయి ఆ బాలికకు [illegible] సాయంకాలము [illegible] ఆరోగ్యము [illegible] నది [illegible] బాలిక [illegible] సేవలు.

పిచ్చిచేష్టవలన ప్రమాదము

యార్కు నగరమున [illegible] తేపినుఅను స్త్రీకి [illegible] చిన [illegible] ఒకనాడు [illegible] ౩౦ అడుగుల [illegible] పోయి [illegible] ఆమెజుట్టు [illegible] శరీర [illegible] క్రింద [illegible] ఆ ప్రమాదమువలన యార్కు నగరములో ఒకగంట సేపు దీపములులేవు. [illegible] యంత్రములు [illegible] ఆగిపోయెను.

[illegible] పూర్తిసముద్ర తీరమున [illegible] ౭ గం [illegible] సాయంకాలమువరకు బండ్లకొలది [illegible] చుండుటకు కారణమేమాయని ఆశ్చర్యపడుచున్నారు.

పాముకాటునకు ఔషధము

కసౌలి పరిశోధనాలయము [illegible] నుండిపాముకాటు విషమును [illegible] సంశోధన [illegible] చేయుచున్నారు. ఈమందు [illegible] శరీరములో [illegible] మంచిగుణము [illegible]

జపానుకళాశాలలో భారతీయుని ఆచార్యత్వము

పంజాబులో [illegible] దస్ లాల్ [illegible] జపాను దేశమందు [illegible] కళాశాలలో [illegible] ఆచార్యునిగా నియమించిరి. [illegible] వచ్చువారికి [illegible] విశేషముగా [illegible] తెలిసి జపానువారు [illegible]

కోటిమాలుగుడ్లు

[illegible] అంగుళముల పొడుగు; [illegible] ౩ అంగుళముల [illegible] కలవు. [illegible] వేలకొలది [illegible]

హట్టివారికి పుట్టెడుబుద్ధులు

హంగరీ దేశములో [illegible] సాధారణ [illegible] వీరొక సంఘము [illegible] బుడాపెస్టులో ఒకసభ జరిపిరి. [illegible] సినిమాలలో, గ్రామములలో [illegible] తీర్మానించిరి.

బరువునీటివలన చేటుపు

[illegible] శరీరములో బరువునీ [illegible] వార్ధక్యము. [illegible] బిందువుల [illegible] బరువునీటిలో అణువులను [illegible] కలదు. [illegible] బరువునీరు శరీరములోనే [illegible] యౌవనవంతులుగా [illegible] నిరిపేచు చేయుటకు [illegible]

ది సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, లిమిటెడు.

మూలధనము	రూ 3,36,00,000
వసూలయిన మూలధనము.	1,68,00,000
రిజర్వు ,,	80 00,000

భీమా పద్ధతి

సెంట్రల్ బ్యాంకు సేవింగ్సు బ్యాంకిలో డబ్బు దాచిపెట్టుకొనువారి ఉపయోగార్థము మేము రూ 1000 రూ 5000 అంతకన్న మొత్తప్రీమియములతో రూ 500, రూ 1000లు వరకు పాలిసీలను క్రమముగా యివ్వగలము

చెక్కులద్వారా సేవింగ్సు బ్యాంకులెక్కలనుండి తీసికొనబడుట.

మా ఖాతాదారులయొక్క అనుకూలమునకై క్రొత్త సేవింగ్సు బ్యాంకునుప్రవేశపెట్టినాము అందుం డబ్బును చెక్కుల ద్వారా తీసికొనవచ్చు

ప్రెసిడెంటులకు **ది సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యిండియా** కు వ్రాయుడు

రెసిడెన్సిరోడ్డు, హైదరాబాదు (దక్కన్)   జేమ్సుస్ట్రీటు, సికిందరాబాదు (దక్కన్)

ప్రసిద్ధిజెందిన డాక్టర్ వామన్ గోపాల్ వారివలన తయారుచేయబడిన

సరసపరిలా

మంచినెత్తురే దేహసౌఖ్యము నీయొక్క నెత్తురు చెడిన నెత్తురైతే ప్రసిద్ధిజెందిన డాక్టర్ వామన్ గోపాల్ వారి సరసపరిలా వాడినచో చెడ్డనెత్తురును శుద్ధపరచుటయే గాక నెత్తుని పుష్టి నికలుగ జేయును శిష్లి అను వ్యాధివల్లవచ్చు కీళ్లవాయువు కళ్లవాపు చర్మసవ, జ్ఞాపకము లేకపోవుట, మొదలగువాటికన్నిటికిని మంత్రమువలె పనిచేయును. ఇది చర్మముపైనుండు అన్నివిధములైన నలుపుపొడలను తొలగించును. మరియు చెడ్డనెత్తురువల్ల కలుగు బలహీనత, మయికము, ఎప్పుడును నిద్రగాయుండుట, కన్ను చెయి కాలు ... చేతులు కాళ్లు వాపు మొదలగువాటిని గుణము జేయుచున్నది మరియు ఉష్ణభూమిలో కలుగు కీళ్లపట్లు, ఉష్ణశ్వాసకోసము మొదలగు స్వస్థము జేయును తపాలఛార్జి ప్రత్యేకము వెల సీసా 1కి 1-8-0

బలహీనత, మరియు క్షయరోగముకొరకు బలమును వృద్ధిచేయుటకు, ఇంద్రియము గట్టిపరచుటకును డాక్టర్ గాతంరావు, కేశవరావుగారి యొక్క

ఫాస్ఫర్సుక్ పిల్సు

ఉపయోగించుడు దీనివల్లనన్ని విధముల దీర్ఘజ్వరములు, ధాతునష్టము, పాండురోగము, తలనొప్పి, స్వప్నములోనగు ధాతునష్టము సంబంధమగు వివిధరోగములు నివారణ యగును దీని నుపయోగించుటచే మెదడునకు బలము తెలివి, మరియు జ్ఞాపకశక్తిని వృద్ధియగును

వెల 24 గోలీలుగల సీసా 1కి రు 1—0—0

సోల్ ఏజెంటు —ఎం ఎ దత్తాత్రేయకంపెని, రెసిడెన్సిరోడ్డు, హైదరాబాదు (దక్కన్)

INDEPENDENCE

స్వతంత్రము పొందుటకు

ఉద్యోగపు దాస్యమునుండియు, నిరుద్యోగపు విచారమునుండియు స్వతంత్రత పొందుటకు

స్టార్ ఏజన్సీ తీసికొనుడు.

1 జీతము లేక మంచికమీషను
2 పరంపర జీతము
3 ప్రావిడెంటు ఫండు లాభములు
4 శాశ్వతోద్యోగము
5 అందరికి ఉపయోగపడు పద్ధతులు
6 మా జయమునకు కావలసిన వసతులు

మా విజయముస్థిరము

ముఖ్యముగా:— మా పట్టాలు రద్దుకానేరవు
అకస్మాత్ లాభములు ప్రతి పట్టాకును గలవు
స్వల్పసొమ్ము హెచ్చుగ చెల్లించిన, అకస్మికప్రమాదములవలనిలాభములుంగలవు.
మా నిశ్చలత్వము నిస్సందేహము.
పాలిసీలు పాలీనామములో నివ్వబడును.

వివరములకు వ్రాయుడు:—

ది స్టార్ ఆఫ్ ఇండియా ఐ & జీ అష్యూరెన్సుకంపెనీ లిమిటెడ్

(మదరాసు)

బ్రాంచి హనుమకొండ.

. [illegible]. శాస్త్రి.
[illegible]
[illegible]

అపాయ శకునము

భోజనముపై అనిచ్ఛ, అజీర్ణము శిరస్సు కొట్టుకొనుట మనస్సులో వ్యథ, మలబద్ధము మొదలు అపాయశకునములు

రోగియొక్క శత్రువు అనని అమూల్యమైనజీవితము నాశనముచేయుటకు త్వరత్వరగానము ఏందుచున్నాడు ముందుగా రోగికి హెచ్చరించుటకు ఇవి చాలును పైజెప్పనట్టి బాధలలో ఏదిగాని ఏమరపాటుమువల్ల నిన్ను బాధించుచున్న నీజీవితము నీకును నీకుటుంబమునకును, నీదేశమునకును కూడ ఉపయుక్తమైనదగునట్లు చేసికొనుటకు

ఆతంకనిగ్రహమాత్రల

వలన రక్షణము పొందుట మంచిది

32 మాత్రలుగల డబ్బా 1కి వెల 1 0 0

ఆతంకనిగ్రహఫార్మసి,

హెడ్ అఫీసు
జమ్నగర్ (కథియవార్)
బ్రాంచి అఫీసు
28, బ్రాడ్వే, మద్రాసు

క్రొత్తరికార్డులు

I వ నెం FT 8192 రు "శివతే"—రెండుభాగములు—ప్రొ. శ్రీ అణ్ణామూర్తి భాగవతర్ తిరువన్నామలై II వ నెం FT 8193 రు "సరస శృంగారము"—ఘంటసాల బలరామయ్యగారు నెల్లూరు "రంగారంగ" (భజన)—ఘంటసాల సోదరులు, నెల్లూరు III వ నెం FT 8194 రు "అబలాదు కొరా" "గోకులసుఖసదన"—మాస్టర్ ఎస్ ఆర్ ఎకాంబరము బెంగళూరు IV వ నెం FT 8195 రు "అమా మాతమ్మ" అవమానసవడు (నాట్యము)—నరహరిరావ్ మద్రాసు. V వ నెం FT 8196 రు సమస్యరికార్డు—శ్రీయుత వి నాగయ్య డి శ్రీనివాసాచారి కే సి రామస్వామి అయ్యంగార్లు శ్రీయుత వి ఆర్ రావు ఎస్ ఆర్ పీతాంబరము బి ఎస్ పుట్టప్పగార్లు VI వ నెం FT 2681 "తారకమంత్రము"—అరణి సత్యనారాయణ

కేటలాగు ఉచితముగా యివ్వబడును

అడ్రసు — బి జి చిమలిగి

గౌలిగూడ—హైదరాబాదు (దక్కను)

గోలకొండపత్రికా కార్యాలయమున వెలకుదొరుకు గ్రంధములు

హిందువుల పండుగలు	1-8-0
ఉచ్ఛల విషాదనాటకము	0-12-0
శిశురక్షణ	0-12-0
కృష్ణార్జున సంవాదము	0-6-0
నంఘోద్ధరణ	0-6-0
కర్నూలురాజ వంశావళి	0-2-0
కృష్ణాలహరి	0 1-0
సుధాలహరి	0 2-0
జేడికంటిరామ శతకము	0-1-0
బమ్మెరపోతనామాత్యవిజయము (హరికథ)	0-1-6
తిప్పన్నచరిత్ర	0-0-6
రఘునాథ	0-1-6
దారువిలాసాదు	0 1-0
పంచముల చరిత్ర	0 3-0
జాలీకల్దారు జంత్రి	0 2.0
కాళ్లు కుబూలియ్యతులు 100 కి	2-0-0
ప్రాంసరీనోట్లు ,,	2-0-0

వలయువారు:—

గోలకొండపత్రికాలయము త్రూపుబజారు

హైదరాబాదు (దక్కన్)

వర్తకులకు లాభము

గోలకొండ పత్రికయందు ప్రకటనవేయించి మీవ్యవహారమునందు లాభముపొందుడు. ఈపత్రిక నిజాంరాష్ట్రమునందంతటను బ్రిటిషిండియాయందును విరివిగాప్రచారముచేయుచున్నది. ప్రకటన రేట్ల వివరములకు:— "మేనేజరు గోలకొండపత్రిక హైదరాబాదు, అని వ్రాయుడు.

REG. No. N. 45 — Reg. No. M. 2

STAMP

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K. Balakrishna Reddy